


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 237 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 24 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## ప్రజల కోసం రేవంత్ వినూత్న నిర్ణయం..

# దాని వల్ల ఉపయోగం ఏంటి..?



**అక్షరవిజేత హైదరాబాద్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో ఆధార్ పేరిట కార్డులను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా ప్రతీ దానికి ఆధార్ కార్డును లింక్ చేశారు. ప్రతీ పథకానికీ ఆధార్‌తోనే ముడిపెట్టారు. ఇప్పుడు మన జీవితానికి అదే పెద్ద ఐడెంటిటి అయిపోయింది. ఇప్పుడు ఏ చిన్న పనికి అయినా ఆధార్ ప్రామాణికంగా మారింది. ఆధార్ లేనిదే ఏ పని కూడా అవ్వదు. తెలంగాణ రాష్ట్రంలో పది నెలల క్రితం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రభుత్వ పథకాలు, పాలనపైనే ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆధార్ కార్డు వలే రాష్ట్రంలోనూ అలాంటి వినూత్న ప్రయోగానికి రేవంత్ ఆలోచన చేశారు. సరికొత్త విధానంతో అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోబోతున్నారు. ఇందుకోసం ప్రజలకు డిజిటల్ కార్డులు అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్డు ద్వారా కేవలం సంక్షేమ పతకాలకే కాకుండా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ అనుసంధానం చేయబోతోంది. ఇటీవల రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఆయన సన్మానం సందర్భంగా కాంగ్రెస్ శాసనసభా పక్షం ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈ సందర్భంగా ఈ రేవంత్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమెరికాలో మార్మోగుతున్న 'న మో ప్రధానంగా ప్రజల కోసం డిజిటల్ కార్డులు తీసుకువచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్డును ప్రజల కోసం అమలయ్యే ప్రతీ కార్యక్రమానికి ఈ కార్డును అనుసంధానిస్తారు. భవిష్యత్తులో రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, కల్యాణ లక్ష్మి అన్ని కూడా ఈ కార్డు ద్వారానే ఇవ్వబోతున్నారు. అయితే.. ఈ డిజిటల్ కార్డుతో పాటే హెల్త్ కార్డును కూడా అందించబోతున్నారు. రాష్ట్రంలోని ప్రతీ పర్సన్‌కు ఈ కార్డును అందించనున్నారు. ఇక హెల్త్ కార్డులో ప్రతీ ఒక్క వ్యక్తి హెల్త్ ప్రొఫైల్ ఉంటుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఏదేని వ్యక్తి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరితే ఆ హెల్త్ కార్డు ఆధారంగా ఆయనకు ట్రీట్‌మెంట్ అందించనున్నారు.

## ఆర్చ్ ఫార్మా ల్యాబ్స్ గుండ్లమాచునూర్ లో యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో జెండా పాతిన బిఎంఎస్

**-22 ఓట్ల ఆధిక్యంతో సిఐటియు పై బి ఎం ఎస్ గెలుపు**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండల పరిధిలోని గుండ్లమా చునూర్ శివారులో గల ఆర్చ్ ఫార్మా ల్యాబ్స్ కంపెనీలో సోమవారం నాడు జరిగిన యూనియన్ ఎలక్షన్ లో బిఎంఎస్ యూనియన్ 22 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రభు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఈ పరిశ్రమ కార్మికులు బి ఎమ్ ఎస్ యూనియన్ ని గెలిపిస్తూ వస్తున్నారని ఈ విజయం ఈ పరిశ్రమలో పనిచేసే ప్రతి కార్మికునిదని వారికి ఈ విజయం అంకితమని అన్నారు. సి ఐ టి యు యూనియన్ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా కార్మికులు బి ఎం ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్ని శాఖల కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కకి పెరు పేరున ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా శ్రీకాంత్



**అక్షరవిజేత,తరిగొప్పుల :** మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా బైరీ శ్రీకాంత్ (సాక్షి)ని తోటి జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఎన్నికలను నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా సొంటెక్క కుమార్ (ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షులుగా తాటి శ్రీనివాస్(నవ తెలంగాణ), కోశాధికారిగా మూల మహేష్ (ప్రజాతంత్ర), సలహాదారుడుగా మడికొండ తిరుమలేషు (వార్త), సహాయ కార్యదర్శి నాగపురి కిషన్ (నమస్తే తెలంగాణ)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తోటి జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇప్పించడంలో ముందుడి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పింఛన్ల కోసం రోడెక్కిన వృద్ధులు.. భారీగా ట్రాఫిక్ జామ్



**అక్షరవిజేతఆత్మకూరు :** రెండు నెలలుగా పింఛన్లు రావడం లేదంటూ వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వృద్ధులు రోడ్డెక్కారు. ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్‌లో రోడ్డుపై సోమవారం వృద్ధులు, ఒంటరి మహిళలు రాస్తారోకో చేపట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. గతనెలతోపాటు ఈ నెల ముగుస్తున్నా ఇంకా పింఛన్ రాలేదన్నారు. రెండు నెలలుగా పింఛన్ రాకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు అరగంటపాటు రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకొని.. పోస్టాఫీస్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు. నెలనెలా మొదటి తారీఖునే పింఛన్ వచ్చేలా చూడాలని పింఛన్‌దారులు డిమాండ్ చేశారు.

## సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల బోనస్ చెల్లించాలి..టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన

**అక్షరవిజేత భూపాలపల్లి రూరల్, :** సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల బోనస్ చెల్లించాలని టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే-1, కేటీకే-5, కేటీకే-6 ఇట్కంక్లెన్సు, ఓసీ గనులపై సింగరేణి కార్మికులకు వాస్తవ లాభాల్లో 33 శాతం బోనస్‌గా అందించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలతో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ భూపాలపల్లి సమ్మయ్య మాట్లాడుతూ లాభాల వాటా చెప్పకుండా సగం మాత్రమే ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీలు కాగితపు సురేశ్, నరేశ్ నేత, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రవితేజ, వెంకట్రాజం, సత్తిరెడ్డి, ప్రవీణ్, మీనుగు రవి, చీకటి వంశీ, కిరణ్, రాజు, హరికృష్ణ, సురేశ్, రవి, బాలాజీ, కార్మికులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ ను గ్రామ సమస్యలపై కలిసిన కాంగ్రెస్ నాయకులు

## : హామీ ఇచ్చిన మంత్రి పొన్నం



**అక్షర విజేత సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ ఎస్సీ కాలనీవాసులు గత కొన్ని సంవత్సరాలుగా శనిగరం చెరువు ద్వారా నష్టపోతున్న విషయం తెలిసినదే.

ఆ విషయంపై మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో గత సంవత్సరం డిసెంబర్ 19న కాంగ్రెస్ నాయకులు అజ్జు యాదవ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు.

దానిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామంలో సర్వే చేయించి,ఎస్సి కాలనీ వాసులకు ప్రభుత్వ భూమిలో పట్టాలు ఇవ్వాలనిఅధికారులను ఆదేశించారు.సోమవారం రోజు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్ మంత్రి ని కలిసి గ్రామ సమస్యలపై చర్చించి గ్రామాన్ని సందర్శించాలని కోరడం జరిగింది,

అదే విధంగా పట్టాల పంపిణీ కార్యక్రమానికి మీరు హాజరు కావాలని కోరారు.దానిపై సానుకూలంగా స్పందించిన మంత్రి గ్రామ సమస్యలను తీరుస్తానని, వస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అజ్జు యాదవ్ గ్రామ ఉపాధ్యక్షులు బైరోజ్ రమేష్, చింతల రాజు యాదవ్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**అక్షర విజేత సిద్దిపేట** రాజీమార్గం రాజమార్గం.సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి.కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే.లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది. 28 తారీకు-09-నేల నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మానవత్వాన్ని చాటిన కానిస్టేబుళ్లు కరుణాకర్,సుమన్



**అక్షర విజేత సిద్దిపేట** చిన్నకోడూర్ గ్రామానికి చెందిన మహిళ సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఎ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న తొగుట కానిస్టేబుల్ సుమన్ వెంటనే స్పందించి సిద్దిపేట ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

దౌల్తాబాద్ మండలానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందించి చేర్యాల కానిస్టేబుల్ కరుణాకర్ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంవత్సరం సోమవారం 23 తారీక్ వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 158 మంది రక్తదానం చేయడం జరిగింది.

## ఈనెల 28న మెగా లోక్ అదాలత్

**-రణం కంటే రాజీ నయం**

**-పార లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలోఈ నెల 28 వ తేదీన నిర్వహించే మెగాలోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మొగుళ్ళపల్లి మండల పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేంచి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులు,సివిల్ మరియు క్రిమినల్ కేసులు మరియు ఎక్సైజ్,భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, ప్రజల అందరు ద్వేష భావాలను తగ్గించుకుని, కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, రణం కంటే రాజీనయం అని తద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వాడుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోమొగుళ్ళపల్లి మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



**అక్షర విజేత సిద్దిపేట** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి లో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి వినతులు ఆయా శాఖల అధికారులు అర్జి దారులు మళ్లీ అర్జి పెట్టుకోకుండా సత్వరమే పరిష్కరించి న్యాయం చేయ్యాలన్నారు.భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు మొత్తం దరఖాస్తులు 81 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చెరువు కట్టపై, రోడ్డు చుట్టుపక్కల పిచ్చి మొక్కలు తొలగింపు



**అక్షర విజేత సిద్దిపేట** చింతల్ చెరువు కట్ట మరియు కరీంనగర్ రోడ్డు వైపున సమస్యలు ఉన్నాయని మెర్గు మాధవ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులతో కలిసి కమిషనర్ అశ్రిత్ కుమార్ పర్యటించడం జరిగింది. చెరువు కట్ట పైన ఉన్నటువంటి పిచ్చి మొక్కలు, చీదు డ్రోజర్ సహాయంతో తొలగించాలని అధికారులను ఆదేశించారు. కట్ట పైన పడిపోయి ఉన్నటువంటి రైలింగ్ ని సరిచేయలని ఎ ఈ ని ఆదేశించారు. చెరువు కట్టపై చిన్న మొక్కలు , పూల మొక్కలను లేదంటే ఈత వనాలను నాటాలని సిబ్బందిని ఆదేశించారు. బతుకమ్మ పండగ రానున్న దృష్ట్యా కట్టపై మరమ్మత్తులు,పారిశుద్ధ్య పనులు సరిగా నిర్వహించాలని ఆదేశించారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం చైతన్య సభ కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే విజయుడు





**అక్షర విజేత రాజోలి:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు దళిత జర్నలిస్టుల ఫోరం చైతన్య సభ కరపత్రాలను ఎమ్మెల్యే విజయుడు క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఏర్పడడం సంతోషకరమన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా దళిత జర్నలిస్టులు చాలామంది ఉన్నారని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే రాష్ట్ర చైతన్య సభకు ప్రతి ఒక్క దళిత జర్నలిస్టులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ స్ పార్టీ యువజన అధ్యక్షులు కిషోర్, జర్నలిస్టులు రంగముని, కురుమన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

**-కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా యువ నాయకుడు అశోక్ ముదిరాజ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అశోక్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అశోక్ ముదిరాజ్ హైదరాబాద్ లోని మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి నివాసంలో కలిసి పూలమాలవేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి నీ అశోక్ ముదిరాజ్ తో పాటు ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాశీరాం తదితరులు ఉన్నారు.

# ప్రతి మొక్కను ఒక మిత్రుడిలా చూద్దాం



**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్ఛతా హి సేవలో భాగంగా కేంద్రీయ విద్యాలయంలో కమిషనర్ అశ్రిత్ కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది కలిసి దాదాపు 450 మొక్కలను పెద్ద ఎత్తున నాటడం జరిగింది. మొదటగా కార్తికేయ అనే అంధ విద్యార్థితో కమిషనర్ మొక్కను నాటించి నీరు పోయించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటిన మొక్కను ఒక మిత్రుడిలా చూసుకుంటూ ప్రతి రోజు మీ మిత్రుడిని కలిసినట్టు మీరు నాటిన మొక్కను కలిసి నీరు పోసి సంరక్షించాలని సూచించారు.మొక్కలు చెట్లుగా మారి ఫలలాను ఇచ్చే వరకు వాటిని సంరక్షించాలన్నారు. చెట్ల వలన నీడ,ఫలాలు,కాలుష్యం శాతం తగ్గించటం వంటి లాభాలను వారికి తెలియ చేశారు. విద్యార్థులంతా భారత దేశం పటం గా మానవహారంగా నిలబడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయటం జరిగింది.

# చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ఇటీవల మరణించిన రేగొండ మండలం,పోచంపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే పాడి మల్లారెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్ని,వారి చిత్రపటం వద్ద నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .. వారి వెంట రేగొండ మండల పార్టీ ప్రెసిడెంట్ అంకం రాజేందర్, (పిఎసిఎస్ వైస్ చైర్మన్ )పాపిరెడ్డి, భూపాలపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి,పోచంపల్లి మాజీ సర్పంచ్ నల్ల భాస్కర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, యూత్ అధ్యక్షుడు రాజేందర్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనం

### -మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** అక్రమంగా అరెస్టులు చేయడం ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమని బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ తరపున రాష్ట్ర శాఖ ప్రజల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం కోసం మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనందులతో కలిసి త్రి సభ్య కమిటీ లో భాగంగా సోమవారం గాంధీ హాస్పటల్ లో ఉన్న పరిస్థితులను తెలుసుకోవడానికి వెళ్లారు. రాష్ట్రంలో దిగజారుతున్న వైద్య ఆరోగ్య పరిస్థితిలో గాంధీ ఆసుపత్రిలో జరుగుతున్న మరణాల విషయంలో అధ్యయనం చేయడానికి హాస్పటల్ పరిస్థితులను అక్కడ ఉన్న ప్రజల దగ్గరకు వెళ్లి తెలుసుకుందామని వెళ్తే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని అన్నారు.

# ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** జిల్లా లో ప్రజావాణి ద్వార వచ్చే దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కారించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి ప్రజల నుండి 179 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.రుణ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్,ఆర్ డి ఓ వాసుచంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరును మార్చొద్దు

### - ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన ఆర్యవైశ్య సంఘం
### - తెలుగు విశ్వవిద్యాలయానికి పేరును యధాతథంగా ఉండాలి



**అక్షర విజేత మరిపెడ:-** భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో. రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని అన్నారు. దేశం గర్వించదగ్గ నాయకుడు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అద్యుడు స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలందుకున్నారు. హరిజనోద్ధరణే తన లక్ష్యంగా స్వీకరించి హరిజనులకు దేవాలయాల ప్రవేశానికై నిరాహారక చేసి సమాజంలో వారి పట్ల ఉన్న వివక్షను రూపుమాపుటకు తీవ్రంగా కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడ్డారు అని అన్నారు.ఆ మహనీయుడి జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు వారి పేరు పెట్టుకుని భావితరాలకు వారి త్యాగాలు చేసిన వ్యక్తిని అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్ట్ పార్టీ కోరికను పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీలు అంగీకరింస్తి పేరు మార్పు చేయగలమన్ ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులు ఖండిస్తున్నారు అని అన్నారు.సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం అందులో ఎంతమాత్రము సందేహం లేదని కానీ ప్రతాప్ రెడ్డి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం వ్యతిరేకిస్తున్నామన్నారు.

సోమవారం తాసిల్దార్ కార్యాలయంకు వచ్చి ఎమ్మార్వో సైదులు కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలోఆర్య వైశ్య జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు,ఆర్య వైశ్య మండల అధ్యక్షులు తిపిరిశెట్టి గోవర్ధన్,కిరాణం సంఘం అధ్యక్షులు కర్లపాటి మధు, కిరాణం సంఘం కోశాధికారి గర్రేపల్లి కాంతారావు, బుద్దా శ్రీనివాస్, పువ్వాడ హరిప్రసాద్,కర్లపాటి అనిల్,ఉల్లి రాము, ఉల్లి సుధాకర్, కందిబండా ప్రసాద్, ఉప్పల వెంకన్న, ధారం దేవేందర్, తల్లాడ మురళి, తల్లాడ సురేష్, తల్లాడ శ్రీనివాస్, గర్రెపల్లి వెంకన్న, ఉప్పల నాగరాజు,శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తాండూర్ పట్టణం సాయి చరణ్ స్పెషాలిటీ హాస్పిటల్

### -మెగా ఉచిత వైద్య శిబిరం 25 ,26




**అక్షర విజేత, తాండూరు** తాండూర్ పట్టణంలోని సాయి చరణ్ స్పెషలిటీ హాస్పిటల్లో మెగా ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం వివరాలు, 25బుధవారం డాక్టర్ చర్మ వ్యాధి నిపుణులు యున్ రమేష్ ఎం బి బి ఎస్, డిడి ప్రత్యేకించి చర్మవ్యాధులు చిర్మంపై మచ్చలు, నోట్లో పక్కులు, సర్పి సలిపిరి, తల్లి అమ్మవారు, సుభ్యం, ముగురు, ఫింగల్ ఇన్ఫెక్షన్, మొటిమలు, బిందెలు, దద్దులు, చుంద్రు, కాళ్లు పలుగుట, ముఖంపై మచ్చలు అన్ని రకాల చర్మ వ్యాధులపై ఉచిత వైద్య ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 3:30 వరకు నిర్వహిస్తున్నారు.

తేది26 గురువారం డాక్టర్,ఎస్,యుం, యోసీన్, ఎంబిబిఎస్, ఎంఎస్, ఈఎన్టి, చెవి, ముక్కు, గొంతు, ప్రత్యేక ఉచిత వైద్యం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తున్నారు.అన్ని రకముల చెవి ముక్కు మరియు గొంతు వ్యాధులకు చికిత్స మరియు సలహాలు అందించబడెను వివరాలు. సాయి చరణ్ స్పెషలిటీ క్లినిక్ శాలివాన డిగ్రీ కళాశాల పక్కన శాంతినగర్ తాండూర్ పట్టణం మరిన్ని వివరాలకు. ఫోన్ నెంబర్ 08411 271108 / 8341462928 సంప్రదించగలరు.

# రాజీ మార్గమే రాజమార్గం

### -జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** రాజీ మార్గమే రాజమార్గమని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ,కేసుల రాజీ కుదుర్చుకునేందుకు 28న జిల్లాలోని కోర్ట్ లలో న్యాయ శాఖ ఆద్వర్యం లో లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు.కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే 28న న్యాయ వ్యవస్థ లోక్ అదాలత్ ద్వారా కల్గించినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 28 తేదీన జిల్లాలోని అన్నీ కోర్ట్ లలో లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేసి న్యాయ వ్యవస్థ అధికారుల ఆద్వర్యం లో కేసులు రాజీ చేయడం జరుగుతుందనీ ఉన్నారు.పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని, కేసులలో రాజీ అవ్వాలనుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపినారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 72 మందికి 87,500/-వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 72, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుం డగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 72 మందికి ? 87,500/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# నా భూమికి పట్టా యిప్పించగలరు...



**అక్షర విజేత సూర్యాపేట చివ్వేంల** :- నా భూమికి పట్టా ఇప్పించాలని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సూర్యాపేట జిల్లాచివ్వేంల మండలం బద్యతండా కు చెందిన ధరావత్ సక్రి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం వట్టి ఖమ్మంపహాడ్ రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 455లో (1.20) గుంటల భూమిని గత 25 సంవత్సరాల నుంచి సాగు చేసుకోవడం జరుగుతుంది. కానీ ఆ భూమి పట్టా కావడం లేదు. అదే సర్వే నెంబర్లో భూమి లేకున్నా కొంతమంది వ్యక్తులకి పట్టా ఉన్నందున నా భూమి పట్టా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో సర్వే చేయించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, భూమి లేకున్నా అదనంగా పట్టా చేయించుకున్న వ్యక్తుల పైన చర్యలు తీసుకున్న వ్యక్తుల పట్టాలను క్యాన్సల్ చేసి తనకు పట్టా చేయించాలని కలెక్టర్కు మొరపెట్టుకున్నట్లు ఆమె తెలిపారు

# భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటీ ఎన్నిక



**అక్షరవిజేత,గాంధారి:** భారతీయ కిసాన్ సంఘ్ లిరాష్ట్ర సభ్యులు రాము , జిల్లా సభ్యులు లొంక వెంకట్ రెడ్డి, అంజన్న, ఆనంద్ రావు, విఠల్ రెడ్డి, గైని నగేష్, గారి ఆధ్వర్యంలో లో గాంధారి మండల కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. గాంధారి మండల అధ్యక్షులు - అర్ల మాధవరావు, ఉపాధ్యాక్షులు - విఠల్ రెడ్డి, కార్యదర్శి - చాకలి లక్ష్మణ్, సహాయక కార్యదర్శి - ఆనంద్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ గా అర్ల రాజు రెవెన్యూ సమస్య ల ప్రతినిది గా వెంకట్ రెడ్డి, కరెంటు సమస్యల ప్రతినిధి గా సూర్ల కిషన్ రావు, ముఖ్య సలహాదారులుగా - అర్ల శంకర్ రావు, హరలే రావుసాహెబ్ రావు, వ్యవసాయ ప్రతినిధి గా ఈకోళ్ల రాజేందర్ రావు, సాంస్కృతిక కార్యదర్శిగా భూపతి తో పాటు మరో 15 మంది డైరెక్టర్ లని ఎన్నుకోవడం జరిగింది మరియు కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు మాట్లాడుతూ కామారెడ్డి లో జరిగే మహాసభకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ప్రతి రైతు సభలో పాల్గొనాలని మరియు శనివారం నాడు డిగ్రీ కాలేజీ మైదానం కామారెడ్డి లో రైతుల సమస్యల పరిష్కారానికి రైతులందరు రావాలని పిలుపునిచ్చారు.

కిసాన్ సంఘ్ డిమాండ్:

1. ప్రతి పంటకు లాభసాటి ధర
2. రాష్ట్ర వరంగల్ డిక్లరేషన్ లో చెప్పిన వాగ్దానాలు వెంటనే నెరవేర్చాలి.
3. 200000 రుణమాఫీ భేషరతుగా ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే మాఫీ చేయాలి.
4. ప్రతి ఎకరానికి సంవత్సరానికి15000 రూపాయల రైతు భరోసా వెంటనే అమలు చేయాలి.
5. ప్రతి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలి.
6. పంటల బీమా వెంటనే అమలు చేయాలి.
7. కవులు రైతులకి, రైతు ఖులిలకి కూడా రైతు భరోసా, రైతు భీమా వెంటనే అమలు చేయాలి

మన డిమాండ్లు నెరవేర్చుకొనుటకు సంఘటితమవుదాం అని సమస్యలను పరిష్కరించుకుందాం అని సభ్యులు హరలే రావుసాబ్, అర్ల భాస్కర్ రావు, అనిల్, భూపతి, గగ్య నాయక్ బాల్వంత్ రావు, గంగారాం, రమేష్ రావు, బన్సీ నాయక్, గొల్ల సాయిలు, నందం, రాయల చిన్న సాయిలు, కాశిరెడ్డి, పెంట రెడ్డి, రాజిరెడ్డి, గంగ రాజయ్య, సాయిలు చెప్పడం జరిగినది

# హైడ్రా తరహాలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సైతం అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్నారు.



**అక్షర విజేత పటాన్చెరువు** వాయిస్ ఓవర్: సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. టైలర్ కాలనీ వెనక వైపున స్మశాన వాటికకు ఆనుకుని సర్వే నంబర్ 993 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఏడు నిర్మాణాలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. కూల్చివేతల్లో ఆర్ ఐ రఘునాథ్ రెడ్డి, టీపీఓ పవన్ తదితరులు ఉన్నారు.

ఎలాంటి పేపర్లు లేకుండానే నోటరీ చేస్తూ అమాయక ప్రజలకు అమ్మి మోసం చేసే కొందరి ప్రయత్నాలను అధికారులు అడ్డుకున్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమకట్టడాలను కూల్చి ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



# షిన్వా పంట రక్షణకు హామీ



**అక్షర విజేత మరిపెడ:-** ఇన్ సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ వారు సోమవారం గుండెపుడి గ్రామంలో రైతులకు ట్రాక్టర్ బ్యాండ్ కంపెనీ మందులు షిన్వా 160 మి.లీ/ఎకరానికి 150-200 లీ. నీటిలో కలిపి ఉపయోగించాలని అన్నారు. కీటకాల దాడి చేయడానికి ముందు లేదా ప్రారంభమైన వెంటనే తప్పనిసరిగా పిచికారి చేయాలన్నారు. ఈ మందు పురుగులు థిప్స్ షిన్వా యొక్క తక్షణ ప్రభావం వేగవంతంగా పురుగులను హతమారుస్తుంది. పురుగుల్ని విజయవంతంగా నియంత్రిస్తుంది ఎక్కువ మోతాదులో పనిచేస్తుందన్నారు. ఇన్ సెక్టిసైడ్స్ ఇండియా నిరంతరం రైతుల సమస్యలపై దృష్టి సాధిస్తుందని ఇందులో భాగంగా టమాటా పంటలలో నల్లి పురుగుల సమస్యపై ప్రత్యేక దృష్టితో కునొచిని కూడా రైతుల కోసం రైతులు ఎప్పుడైనా నాయనమైన మందులే పిచికారి చేయాలని అన్నారు మిర్చి పత్తి పంటలపై పచ్చ దోమ అన్ని రకాల తెల్ల దోమకు తెగుళ్ల గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ టి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ వెంకటరెడ్డి రాములు ఏకాంబరం సుద్దాల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**అక్షర విజేత, మానకొండూరు:** జిల్లా విద్యాదికారి జనార్దన్ రావు మరియు ఇతర అధికారులతో కలిసి విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మొట్టమొదటి సారిగా షూ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం రాష్టంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారిగా మన జిల్లాలో మన మానకొండూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది మన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ ప్రత్యేక చొరవ వల్ల రాష్టంలో మొదటి సారి మన జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు మోడల్ స్కూల్ లో చదువుతున్న 22318 మంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా షూ పంపిణీ చేయడం జరుగుతుంది ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ కి మరియు ఇందుకు సహకరించిన జిల్లా అధికారులకు నా యొక్క అభినందనలు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యకు మొదటి ప్రాధాన్యత అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల సమస్యలను పరిష్కరించి ప్రమోషన్లు, బదిలీలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీకు



పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తున్నాం ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి ఫలితాలు సాదించాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నాం కాబట్టే విద్యార్థులు బాగా చదువుకొని తల్లి దండ్రుల పేరు నిలబెడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర విజేత కథనానికి స్పందన





పైప్లైన్ పగిలి రంగు మారిన నీరు కలుషిత జలాలతో పేదల ప్రజల అవస్థలు!!



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో డ్రైనేజీలో పైపులు పగిలి కలుషిత నీరు రావడం వల్ల కొంతమందికి దురదలు ఎలర్జీ లాంటి వస్తున్నడంతో అక్షర విజేత కథనంలో రావడంతో తెలుసుకున్న ఎంపీడీవో సోమవారం స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, గ్రామంలో పర్యటించి మెయిన్ రోడ్ బజార్ డ్రైనేజీ మోరి కింద పైప్ లైన్ పగిలి ఉండడంతో మల్టీ పర్పస్ వర్కర్స్ తో వెంటనే మరమ్మతులు చేపించారు . అదేవిధంగా డ్రైనేజీ క్లీనింగ్ కూడా చేయించారు. దసరా పండగ దగ్గర రావడంతో గ్రామంలో వీధి దీపాలు మరమ్మతులు నిర్వహించారు. గ్రామంలో ఎటువంటి సమస్యని రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి మరమ్మతులు చేసిన స్పెషల్ ఆఫీసర్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు మరమ్మతులు నిర్వహించిన మల్టీ పర్పస్ వర్కర్స్ ఎస్ కే యాకూబ్, వడ్లకొండ వెంకన్న అంగడి నాగయ్య మరమ్మతులు చేశారు. వారితో గ్రామ నాయకులు పులుసు చిరంజీవి బోడపట్ల రవి శీను తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు కల్తీ అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా..?

- కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలి..
టీటీడీ లడ్డు కల్తీ దురదృష్టకరం..
- ఈ ఘటనపై విచారణ జరిపి నిగ్గు తేల్చాలి..
- బాధ్యులను కఠినంగా శిక్షించాలి..
- పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి..
- కేంద్రంపై బండి సంజయ్ ఒత్తిడి తీసుకురావాలి..
- బిజెపి తరపున టీటీడీ మెంబర్లుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్



**అక్షర విజేత, కరీంనగర్:** తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకర మని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.
భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో లడ్డు కల్తీ కావడం, దీనికి సంబంధించిన అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయని ఆరోపించారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని, నలుగురిని ఎక్స్ ఆఫీసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు. ఇందులో ఎక్కువ శాతం కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య మంత్రులు, బిజెపి నేతలు సిఫార్సు చేసిన వారిని నియమించారని ఆరోపించారు. లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యి, ఇతర సరుకుల కొనుగోలు ప్రక్రియ బోర్డు సభ్యులు పర్యవేక్షిస్తుంటారని, వారికి దానిపై పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణ లేకుండా కల్తీ వస్తువులతో లడ్డులు తయారు చేయడం దారుణమని పేర్కొన్నారు. టిటిడి బోర్డు మెంబర్లకు తెలియకుండా లడ్డు కల్తీ ఎలా జరిగిందో, దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో అంటగాగిన విషయం ప్రజలందరికీ తెలుసు అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. టీటీడీ పాలకమండలిలో బిజెపి వాళ్లే ఎక్కువ శాతం ఉన్నారని, నెయ్యి, ఇతర సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాల్లో వీరిదే కీలక పాత్ర ఉంటుందని ఆరోపించారు. లడ్డు తయారీలో ఏమేం వాడుతున్నారో.. నాణ్యతగా తయారు చేస్తున్నారా.. లేదా.. పర్యవేక్షించాల్సిన బాధ్యత టిటిడి బోర్డు మెంబర్లకు ప్రధానంగా ఉంటుందని పేర్కొన్నారు. కనీసం దానిపై దృష్టి పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. లడ్డు కల్తీ సంబంధించిన అపచారానికి బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా.. అని ప్రశ్నించారు. లడ్డూల తయారీలో నాణ్యత ప్రమాణంలో పాటు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సింది ఉంటుందని పేర్కొన్నారు. ఆ సోయి అప్పటి అప్పటి వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం, బిజెపి పెద్దలకు లేకపోవడం వల్లే ఇలాంటి వ్యవహారం బయటకు వచ్చిందని తెలిపారు. భక్తుల ప్రజల మనోభావాలతో బిజెపి వాళ్లు ఆటలాడుకోవడం ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ లడ్డు కల్తీపై స్టేట్మెంట్లు ఇవ్వడం కాకుండా, ఈ వ్యవహారంపై విచారణ త్వరగా జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఆ సమయంలో బిజెపి తరపున టీటీడీ పాలకవర్గ సభ్యులుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డు కల్తీ వ్యవహారంలో వారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఆరోపించారు. బండి సంజయ్ బిజెపి అధిష్టానంతో ఇలా చేయించే దమ్ము.. ఉందా అని ప్రశ్నించారు. దోషులను కఠినంగా శిక్షించేలా చూడాలని సూచించారు. లడ్డు కల్తి వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు కేంద్ర స్థాయిలో విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి దోషులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డూను చివరకు కల్తీ చేయడం నీచమైన చర్య అని మండిపడ్డారు. దేశంలోని ప్రముఖ ఆలయాల్లో ప్రముఖ ఆలయాల్లో లడ్డూలు, ప్రసాదం తయారీలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఘటన జరిగిన తర్వాత బాధపడడం కాకుండా, ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన అంశాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. తిరుమలలో లడ్డు కల్తీ లాంటి ఘటనలు ఇకముందు రాబోయే రోజుల్లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

# హలో బిసి చలో హైదరాబాద్

-బీసీ కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
-బీసీ సంఘం జిల్లా నాయకులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**అక్షర విజేత నర్సంపేట/** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్లు పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని మహార్యాలీనీ విజయవంతం చేయాలని నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 25న హలో బీసీ... చలో హైదరాబాద్... కుల గణన మార్చ్ సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు జరిగే మహార్యాలీలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం గ్రామ, మండల, నియోజకవర్గ,వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అదే విధంగా అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పార్టీలకతీతంగా బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుల గణన మార్చ్ ను విజయవంతం చేయాలని ద్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే సమగ్ర కులగణన ను చేపట్టి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కామారెడ్డి లో బీసీ గర్జన సభ పెట్టి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అంతేకాకుండా తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచిందని అనుకున్నట్టుగానే బీసీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జనవరిలో రాహుల్ గాంధీని కలిసి తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే సముద్ర కులదలన చేపట్టాలని కోరడం జరిగిందని అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా కలవడంతో కలిసిన వారం రోజుల్లోనే రాష్ట్ర మంత్రి వర్గంలో తీర్మానం చేయడం వెనువెంటనే ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి జీవో నెంబర్ 26 ను విడుదల చేసి 150 కోట్ల బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చెప్పిన విధంగా మీరు కులగణన చేస్తారా... లేదంటే మీ కుర్చీలు ఖాళీ చేస్తారా... అని ద్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శులు ఓడపెల్లి రమేష్ మేర, శీరంశెట్టి రాజేందర్, బేతి భాస్కర్, గాండ్ల శ్రీనివాస్, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, కొలిపాక సుధాకర్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో పోలీసుల హై అలర్ట్

- ఆలు బాక గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేపట్టిన వెంకటాపురం ఎస్ఐ. కొప్పుల. తిరుపతిరావు



**అక్షర విజేత వెంకటాపురం:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలు బాకా గ్రామ శివారులో మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో వెంకటాపురం ఎస్ఐ. తిరుపతిరావు ఆధ్వర్యంలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనుమానిత వ్యక్తుల నుండి పూర్తి సమాచారం తెలుసుకొని వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి పంపించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు. ఎస్సై రవికుమార్. ఆలుబాకా సిఆర్పిఎఫ్ సిబ్బంది. సివిల్ పోలీసులు పాల్గొన్నారు

# మెదక్ నర్సాపూర్ లో జాతీయ లోక్ అదాలత్...

-జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద...



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా జాతీయ లోక్ అదా లత్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఛైర్పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ లక్ష్మీ శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.న్యాయమూర్తి లక్ష్మీ శారద మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్ 28.09.2024 రోజున జిల్లా కోర్ట్ ప్రాంగణం, మెదక్ నందు నర్సాపూర్ కోర్టు నందు నిర్వహించబడును అని ఇట్టి లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను పరిష్కరించుకునే విధంగా న్యాయవాదులు సహకరించాలని కోరారు.ఈ సదావకాశాన్ని ప్రజలు మరియు కక్షిదారులు వినియోగించుకుని ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని ఇట్టి నేషనల్ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని న్యాయవాదులను కోరారు.జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని ప్రతిరోజు సెటిల్మెంట్స్ జరుగును ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

# షాబాద్ లో జోనల్ స్థాయి క్రీడాలు ప్రారంభం

-ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**అక్షర విజేత షాబాద్:** షాబాద్ లో పి ఆర్ ఆర్ స్టేడియంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి అండర్ 14 17 కోకో కబడ్డీ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎల్లిగంటి మధుసూదన్ రెడ్డి హాజర య్యారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు క్రీడాలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు ఈ కార్యక్రమంలో కావలి చంద్రశేఖర్ జనార్దన్ రెడ్డి కుమ్మరి చెన్నయ్య దండు రాహుల్ అన్వర్ మహేందర్ గౌడ్ గౌరీ శివ వెంకట్ రెడ్డి రవీందర్ వెంకటేష్ ఉపాధ్యాయులు బాల్రాజ్ సుశీల సత్యనారాయణ సురేష్ ఆంజనేయులు రాజేందర్ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు

# కాగజ్ నగర్ పట్టణంలో దొంగ హల్ చల్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కాపువాడలో అర్ధరాత్రి ఓ దొంగ హల్చల్ సృష్టించాడు. ఓ ఇంట్లో చోరీకి పాల్పడు తుండగా కాలనీవాసులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. రాత్రి సమయంలో గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేయాలని సూచించారు.

# కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ఎన్నిక



**అక్షరావిజేత,గాంధారి:** కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కు గానూ గాంధారి మండలానికి చెందిన కార్యవర్గ సభ్యులను సోమవారం ఎల్లారెడ్డి లో ఎన్నుకోవడం జరిగినది ఆర్యవైశ్య మహాసభ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గా బేజుగం సంతోష్ కార్యవర్గ ఉపాధ్యక్షుడు గా కొత్త శ్రీనివాస్ కాశెట్టి కిషన్ కార్యదర్శిగా తాటి లింగం ఈసీ మెంబర్లు గా ఎన్నికైన బొంపల్లి రాజులు తాటి మధుసూదన్ మరియు గాంధారి ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన సదస్సు...

**-రాజ్యాంగం పొందుపరిచిన హక్కులను కాల రాస్తే చట్టపరమైన చర్యలు...**

**-కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకం...**

**-కలెక్టర్ రాహుల్ రాజ్,ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి...**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా మనోహరాబాదు మండలం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తూప్రాన్ ఆర్డీఓ జై చంద్రారెడ్డి. ఈ సదస్సులో కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మనోహరాబాద్ మండలం గౌతాజిగూడ గ్రామంలో కుల బహిష్కరణ

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కుల మతాలకతీతంగా ప్రజలందరూ సమానం అనే భావనతో కలిసికట్టుగా ఉండాలని గ్రామంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు భంగం కలిగించే వారికి తప్పక శిక్ష పడుతుందని మనమందరం రాజ్యాంగబద్ధంగా కట్టుబడి ఉండాలని ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి శిక్ష పడితే ఆ కుటుంబం ఎంతో బాధను అనుభవిస్తుందని వీటన్నిటిని గుర్తించుకోవాలన్నారు. గ్రామంలో ఎస్సీ కులముకు చెందిన వృత్తి డప్పు కొట్టలేదని కుల బహిష్కరణ చేసి వస్తువులు ఇవ్వకుండా

త్రాగునీరు,రేషన్ కిరాణా, మనసు విప్పి మాట్లాడటం ఇటువంటి విషయాలు జరుగుతున్నాయని ప్రభుత్వపరంగా ఎస్సీ ఎస్టీ చట్టంపై సత్వరం ప్రజలకు అవగాహన కల్పించి సామరస్యంగా అన్ని చక్కబడే ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని పరిస్థితులు చక్కదిద్దే ఏర్పాటులలో అన్ని సమపాలలో అందుతున్నాయని ప్రజల నుండి తెలుసుకున్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పగడ్బందీగా చర్య తీసుకుంటామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకంగా చూపబడుతుందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో ప్రజా పాలన కొనసాగడం లేదు ! గుండా రాజకీయ పాలన కొనసాగుతుంది!!

**-మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు!!!**



**అక్షర విజేత, శివంపేట.** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని పరామర్శించేందుకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ నుంచి శివంపేట మండలంలోని గోమార గ్రామానికి విచ్చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడిని గురించి ఎమ్మెల్యే సునీత త లక్ష్మారెడ్డిని మాజీ మంత్రి హరీష్ రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ

రాష్ట్రంలో ప్రజా పాలన కాదు గుండెల రాజ్యం నడుస్తుంది. ప్రజల యొక్క హక్కులను పూర్తిగా కాలరాయిలాపడ్డాయి. కానీ మొన్నటికి మొన్న సిద్దిపేటలో కార్యాలయం పై దాడి రాత్రి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారి ఇంటి పై దాడి కావచ్చు. ఒక గుండా రాజ్యం తలపించే విధంగా పాలన కొనసాగుతుంది. తెలంగాణ ఉన్న మంచి పేరు మంట కలిపి బీహార్ రాష్ట్రం లాగా, ఒక రాయలసీమ ఫ్యాక్షనిస్టులాగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుంది.

సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వ ప్రచారంతో జరిగిన దాడి. ఈ నియోజకవర్గ నాయకులు కావచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే మాటల ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ చూస్తుంది. ఇంట్లో ఎమ్మెల్యే లేరు కానీ గత కొన్ని సంవత్సరాలు ఈ దారిలో వినాయక ర్యాలీలు ఎప్పుడూ తీయలేదు. ఉద్దేశపురముగా దాడి చేయాలని సంకల్పంతో సునీత లక్ష్మారెడ్డి గారి ఇంటిముందు దారిలో ర్యాలీగా తీసి పటాకులు కాల్చడం ఇంట్లోకి పటాకులు పారవేయడం, ఇంట్లోకి చొరబడి పిల్లలపై దాడి చేయడం జరిగింది.

ఎస్పీ గారితో మాట్లాడి వెంటనే కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన వీడియోలో చాలా స్పష్టంగా కనబడుతుంది. ఈ కాంగ్రెస్కు ఉండాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయసంస్థ చర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. శివంపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియువివిధ మండలాల మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ మండల గ్రామ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు మరియు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ప్రభాకర్ రెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత నర్సంపేట/** విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు సమావేశానికి ముఖ్యఅతిథిగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరైనారు.

ఈ సందర్బంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారు కావున ప్రతి ఒక్కరు బూత్ స్థాయిలో ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వం నమోదు చేసి రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా అందరూ కృషి చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవిత్ర కార్యంగా భావించాలని, వేడుకగా మార్చాలని అన్నారు. బిజెపి కార్యకర్తల మనోభావాలు దేశభక్తితో ప్రేరణ పొందాయని, భరతమాత సంక్షేమం కోసం, 140 కోట్ల మంది దేశ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధమై ఉన్నామని అన్నారు. కొత్త వారిని సభ్యులుగా చేర్చుకొని వారికి ఉపకారం చేశామనే భావన కలిగించకూడదని, దేశ ప్రయోజనాల కోసం వారు ముందుకు రావడం మనకు గర్వకారణం అన్న భావన కలిగించాలని సూచించారు పట్టణంలో ప్రముఖులు డాక్టర్ రాజారాం, బాదం రంజిత్ (లోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు), మాదారపు సుజిత్ (చార్టర్ అకౌంటెంట్) తదితరులు బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు..

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ అజ్మీరా శ్రీను , రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లాఎస్ టీ మోర్చ అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధ కృష్ణ, పట్టణ కౌన్సిలర్ బోడా గోళ్య, మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఆబోత్ రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, నేదురు రాజేందర్, నాయిని అశోక్ దుంకదువ్వ రంజిత్ మండల ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు గూడూరు సందీప్, తడుక వినయ్ తాల్లపెల్లి రాము చెల్పూరి రాజు, మూకిడే ప్రభాకర్ జల్లి మధు, మురహరి విజయ్, మహిళా మోర్చ నాయకురాల్లు సూత్రాపు సరిత మార్త సంధ్య రాణి, యువ మోర్చ నాయకులు అచ్చ దయాకర్, ఆముదాల రమేష్, పల్లకొండ శ్రీను కొనుకటి నవీన్ గుగులోత్ వీరన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు....

# కోపరేటివ్ పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**-పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి**

**-పిఎసిఎస్ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధీ** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ శివారు ఊకల్ క్రాస్ రోడ్డు దగ్గర కోపరేటివ్ సొసైటీ నుండి నూతనంగా నిర్మాణం చేసిన పెట్రోల్ పంపును పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఈరోజు ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా రైతుల కోసమే ఈ పెట్రోల్ పంపును పెట్టడం జరిగిందని దీనిని రైతులంతా సజావుగా వినియోగించుకోగలరని రాబోయే రోజులలో రైతుల కోసం పెట్రోల్ డీజిల్ అంత రాయితీని కూడా వచ్చేలాగా చేస్తామని కోపరేటివ్ సొసైటీకి ఇంకా కావలసిన నిధులు కూడా ప్రభుత్వం ద్వారా సమకూరుస్తామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని తెలిపారు ముఖ్యంగా కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపడతామని రైతులు సన్న వడ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయాన్ని సజావుగా కొనసాగించాలని కోరారు రాబోయే రోజులలో మీ వద్ద సన్న వడ్లను కొని రేషన్ ద్వారా మళ్ళీ ప్రజలకే సన్న బియ్యం అందించేలాగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.

పిఎసిఎస్ డైరెక్టర్ కాగ్రాల హరిప్రసాద్ మాట్లాడుతూ

కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కాకినాడ హరి ప్రసాద్ మాట్లాడుతూ రైతుల కోసం సొసైటీ ద్వారా మేలు జరిగేలాగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగానే ఈ పెట్రోల్ పంపులు పెట్టించడం జరిగిందని వీటి ద్వారా వచ్చే ఆదాయంతో రైతులు పండించే పంటలను కొనుగోలు చేసి మేలు జరిగేలాగా చేస్తామని ప్రజలందరూ సహకరించి ఈ సొసైటీని కాపాడవలసిందిగా కోరుకుంటున్నానని తెలిపారు. రైతుల కోసం రైస్ మిల్లు ఏర్పాటు చేయడం కూడా జరిగిందని దాని పని కూడా 75% పూర్తయిందని ఇంకా 25% త్వరలో పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కోపరేటివ్ సొసైటీ బిల్డింగు కాంపౌండ్ వాల్ కోసం కొన్ని నిధులను సాంక్షన్ చేయాలని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు హనుమాన్ల యశస్విని రెడ్డిని ప్రత్యేకంగా కోరారు దీనికోసం ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పి ఏ ఎస్ ఎస్ సి డైరెక్టర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ మోటివేషనల్ ,పబ్లిక్ స్పీకర్ గా సర్టిఫికెట్ అందుకున్న సిరికొండ అనిల్ కుమార్



**అక్షర విజేత నర్సంపేట/** ఇంపాక్ట్ మోటివేషనల్ ,పబ్లిక్ స్పీకర్ గా వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేటకు చెందిన గురుకుల ఉపాధ్యాయుడు సిరికొండ అనిల్ కుమార్ ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షుడు అప్పనగిరి వెంకటేశ్వర్‌రావు, భూపాలపల్లి సీఐ బి. నరేష్‌కుమార్, ఇంపాక్ట్ రీజనల్ డైరెక్టర్ తిరుపతి, ఇంచార్జి పెద్ది పృథ్వీ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు.

ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ప్రముఖ పబ్లిక్ స్పీకింగ్ కోచ్ గంపా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో 25 రోజుల ఆన్ లైన్ తరగతులు,ఆనెల 21,22 న భూపాలపల్లి లో ఆఫ్ లైన్ లో జరిగిన ట్రైనింగ్ కి హాజరయ్యి విజయవంతంగా శిక్షణ పూర్తి చేశారు.కాగా సిరికొండ అనిల్ కుమార్ బెస్ట్ ప్రొఫెషనల్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకున్నారు. సమాజంలో ఉన్న అన్ని రుగ్మతలను రూపు మాపటానికి పాఠశాల దశలోనే విద్యార్థులకు కావలసిన అన్ని నైపున్యాలను అందించటం తో పాటు పోటీ ప్రపంచంలో ఒత్తిడిని జయించటం కొరకు శిక్షణ మానసిక ఆరోగ్యం, ఉల్లాసంగా తరగతులు నిర్వహించటం అవసరం. దీనికి గాను ప్రభుత్వ పాఠశాలలు గురుకుల విద్యార్థులు లక్ష్యంగా ఇంపాక్ట్ మోటివేషనల్ ట్రైనర్ గా పబ్లిక్ స్పీకర్ గా తన వంతు పాత్రను పోషిస్తాను అని అనిల్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే శరణ్యం

**-మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి**

**-ఏఐఎఫ్ డిడబ్ల్యు జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ**




**అక్షర విజేత నర్సంపేట/** మహిళలను పట్టిపీడుస్తున్న సమస్యల పరిష్కారానికి మహిళా హక్కుల రక్షణకు పోరాటాలే ఏకైక పరిష్కారమని ఆ దిశలో మహిళా ఉద్యమాలను క్షేత్రస్థాయిలో చేపట్టాలని ఏఐఎఫ్ డిడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు.

ఈరోజు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్ డిడబ్ల్యు జిల్లా విస్తృత సమావేశం కామ్రేడ్ గటికె మమత, తుత్తరు రాజక్కల అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగల రాగసుధ మాట్లాడుతూ, మానవజాతి సృష్టికి మూలమైన మహిళలను సామాజికంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అణిచివేస్తున్న పురుషాధిక్య సమాజంలో మహిళ హక్కులను కాలరాస్తూ, పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలను నిలదీసే విధంగా సమాజంలో సగభాగమైన మహిళా లోకం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ క్రమంలో అన్ని రంగాలలో 50% మహిళ రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మనువాద పాలకులు మహిళలను వంటింటి కుందేలుగా అంగట్లో సరుకులుగా చిత్రీకరించి స్వేచ్ఛ సమానత్వం లేకుండా మూఢత్వంలోకి నెట్టివేస్తున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు. రాష్ట్రంలో దేశంలో పెరిగిపోతున్న లైంగిక దాడులు, హత్యలు,ఆడవాళ్లకు పెనుసవాలుగా మారాయని మహిళలు తమను తాము రక్షించుకునే విధంగా ధైర్యంగా ముందుకు సాగే ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవాలని అందులో భాగంగానే ఏఐఎఫ్ డిడబ్ల్యు క్షేత్రస్థాయిలో మహిళలను చైతన్య పరుస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళ ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, ప్రజానాట్యమండలి, విద్యార్థి సంఘాల రాష్ట్ర జిల్లా బాధ్యులు పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, నర్రా ప్రతాప్,కన్నం వెంకన్న, కొత్తకొండ రాజమౌళి,మార్త నాగరాజు లు మాట్లాడుతూ మహిళా ఉద్యమాలకు అండగా నిలుస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో మహిళా సంఘం జిల్లా నాయకులు గటిక జమున, పేరబోయిన రమ, మంద మల్లికాంబ, మార్త సుధ,జన్ను జమున, గడ్డం స్వరూప,చొప్పరి పద్మ, పెండ్యాల లలిత, మామిండ్ల వీరలక్ష్మి, ఈక యమున, గణిపాక బిందు, ఈసంపెల్లి గీత, తదితరులు పాల్గొన్నారు.

# పరారీలో ఉన్న గంజాయి నిందితుని అరెస్ట్



**అక్షర విజేత సిద్దిపేట** నేరం.నెం. 307/2024, విభాగం: 8 సి ఆర్/డబ్ల్యూ. 20 బి ఐ ఐ ఎ అండ్ సెక్షన్. 27 ఆఫ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1985, పి.ఎస్.సిద్దిపేట త్రీ టౌన్ నిందితుని వివరాలు పర్కపల్లి ప్రణయ్ తం. రాంచంద్రం, వ. 19 సం.లు, కులం: ముదిరాజ్, వృ: విద్యార్థి, గ్రా: మిట్టపల్లి, మం: సిద్దిపేట అర్బన్.

10 తారీకు09 నెల.నాడు నమోదు అయిన గంజాయి కేసులో పరారీలో ఉన్న పర్కపల్లి ప్రణయ్ తం.రాంచంద్రం, వ. 19 సం.లు, కులం: ముదిరాజ్, వృ: విద్యార్థి, గ్రా: మిట్టపల్లి, మం: సిద్దిపేట అర్బన్ అనునతను సోమవారం రోజు23 తారీకు.9వ నెల నాడు మద్యాహ్నం 1.00 గంట సమయంలో మిట్టపల్లి గ్రామశివారులో గంజాయి త్రాగుచు గంజాయి సరఫరా చేయుటకు గాను విజయ్ వాటర్ ప్లాంట్ వద్ద ఉన్నాడని సమాచారం వచ్చింది.

వెంటానే పంచులతో సహ వెళ్ళగా ఒక వ్యక్తి రోడ్డుపై నిలబడి ఉండి పోలీస్ వాహనాన్ని చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా వెంబడించి పట్టుకోని విచారించి, తనిఖీ చేయగా అతని వద్ద 21.52 గ్రాముల నిషేదిత గంజాయిని స్వాధీన పర్చుకోనినైనది. నిందితుడు గంజాయికి త్రాగడానికి అలవాటు పడి మరియు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయిని ఇతరులకు అమ్మడానికి నిర్ణయించుకొని దానికీ అనుగుణంగా తన ఒక పథకం.

ప్రకారం అరెస్టయిన నిందితులతో కలిసి గంజాయి అక్రమ వ్యాపారం చేస్తూ. సిద్దిపేట పట్టణంలో ఇతరులకు ఎక్కువ ధరలకు అక్రమంగా అమ్ముతూ లాభం పొందుతున్నారు. స్వాదిన పరచుకున్న గంజాయి విలువ మొత్తం రూ. 700/- ఉంటుంది. ఇట్టి కేసు మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు అతనిని కూడా త్వరలో పట్టుకుంటామని తెల్పినారు.

# ఘనంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలు

**అక్షర విజేత షాబాద్** హైదరాబాదులో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కార్యకర్తల మధ్యలో మొక్కలు శాలువాలు కేక్ కటింగ్ లు చేసి కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు షాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయనను సన్మానించి కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ధర్పల్లి రవీందర్ గౌడ్ నక్క శ్రీనివాస్ గౌడ్ నర్సింలు మల్లేష్ తదితరులు ఉన్నారు

.



# గ్రామాలలో పల్లె దావకణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**అక్షర విజేత నర్సంపేట/** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే వైద్య రంగం మెరుగున పడింది -ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట మండలం కోనాపురం,పాపయ్య పేట గ్రామాలలో పల్లె దవాఖాన లను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి హాస్పటల్ రికార్డులను పరిశీలించి ఓపి లో ఎంతమంది రోగులు వస్తున్నారని డాక్టర్లతో చర్చించి ఆయా దావఖాన లకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎంఎంహెచ్వో, ఎంపీడీవో,డాక్టర్లు, ఆశ వర్కర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# పోషకాలతో కూడిన ఆహారం పాటు చదువు ముఖ్యం

**-ఘనంగా పోషణ మాసం వారోత్సవాలు.**

**-హాజరైన సిడిపిఓ శాంతి రేఖ**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** పోషకాలతో కూడిన ఆహారం పాటు చదువు ముఖ్యం అని సూచించారు సిడిపిఓ శాంతి రేఖ.పోషకార వారోత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ప్రాజెక్ట్ తలకొండపల్లి మండలం వెల్జాల్ సెక్టార్ లోని వేల్జల్ (3) అంగన్వాడి కేంద్రంలో పోషకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా సిడిపిఒ శాంతిరేఖ మాట్లాడుతూ,,, పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు చదువు ముఖ్యమని అంగన్వాడీ టీచర్స్ కు సూచించారు.కేంద్రాలలో 1,2,3,లో సోమవారం పోషణ మాసం నిర్వహించారు.ఇందులో భాగంగా పౌష్టికాహారంలో లభించే కూరగాయలు, ఆకుకూరలు,ప్రదర్శించారు అనంతరం వాటి గురించి వివరించారు.పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని చెప్పారు గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలు కిషోర్ బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపిఓ.సూచించారు.ఈ కార్యక్రమం లో వెల్జాల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ రఘు,సూపర్వైజర్ తిరుమల,డాక్టర్ సైదమ్మ ,హెచ్.ఈ.ఓ.ఆంజనేయులు,సెక్రెటరీ ఎం.శరత్, అంగన్వాడీ టీచర్లు నస్రీన్ బేగం,వసంతలక్ష్మి, భూషణమ్మ,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,తల్లులు గర్భిణీలు పాల్గొన్నారు...

# సీఎం రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలే! ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై దాడికి కారణం!!

**-మాజీ మంత్రి హరీష్ రావు!!!**



**అక్షర విజేత, శివంపేట.** రాష్ట్రంలో ప్రజా పాలన కాదు గుండాల రాజ్యం నడుస్తుందని. ప్రజా హక్కులు పూర్తిగా కలరాయపడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఇందుకు కారణం అన్నారు. మెదక్ జిల్లా శివంపేట మండలం గోమారంలో రాష్ట్రమాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించారు. మొన్న సిద్దిపేటలో నా కార్యాలయం పైన దాడి! నిన్న హైదరాబాదులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంపై అటాక్! ఇవ్వాలా మన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చూస్తుంటే ఈ రాష్ట్రంలో గుండాల రాజ్యం తలపించే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కనిపిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిస్తూ మరో బీహార్ గామార్చేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని అన్నారు. గోమారం గ్రామంలో గొడవ జరుగుతున్న ఘటనను వీడియో తీస్తున్న హెడ్ కానిస్టేబుల్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని, లేకపోతే బ్యారేజ్ ఎమ్మెల్యేలు అందరం కలిసి డిజిపి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ వివిధ మండలాల మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం

**-ఫోటోగ్రఫీ పోటీలు ఉత్తమ ఫోటోలకు ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు సర్టిఫికెట్ బహుమతులు... కలెక్టర్ రాహుల్ రాజ్...**



అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి: మెదక్ ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా వ్యాప్తంగా చారిత్రాత్మక స్థలాలు పర్యాటకం ఏకో టూరిజం అంశాలపై ఫోటోగ్రాఫర్లు ఉత్తమ ఫోటోలు తీయాలన్నారు. ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీసి 10ఐ12 సైజ్ ఇన్చార్జి టూరిజం అధికారి డిఆర్డిఓ మెదక్ 26.09.2024 రోజున కలెక్టరేట్ కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. 27.09.2024 రోజున సమీకృత కలెక్టరేట్

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫోటో ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు. ఇందులో ఉత్తమ ఫోటోలు తీసి ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు బహుమతులు ప్రధానం చేయబడినని చెప్పారు. ఇతర వివరాలకు కలెక్టరేట్ డిఆర్డిఓ కార్యాలయం సంప్రదించాలని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలి

**– కలెక్టర్ పమేలా సత్పతి**



అక్షర విజేత, కరీంనగర్: సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడాతూ.. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.

### అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

రోజురోజుకూ చిన్నారులపై వీధి కుక్కలు, కోతుల దాడులు పెరుగుతున్నందున.. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయా మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. వెటర్నరీ సిబ్బందితో కలిసి పాఠశాలలకు వెళ్లి దాడులకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 వేల మంది విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్నామని.. అధికారులు క్షేత్రస్థాయిలో వాటి నాణ్యత పరిశీలించి, అందరికీ అందాయో లేదో వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2023 జూన్ నాటికి ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు



అక్షరవిజేత, జనగామ: బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ చేంజ్ ఆవరణలో సోమవారం ఉదయం వినియోగదారుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయి) సి ఎ జి మెంబర్ శోభారాణి మరియు ఏ జి ఎం దయాకర్ ముఖ్య అతిథిగా హాజయ్యారు. సబ్ డివిజనల్ ఇంజనీర్ చంద్రగిరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్ నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్, సందేశాలపై అవగాహనతొ పాటు బీఎస్ఎన్ఎల్ 4 G ఆధునీకరణ ప్రాజెక్టు, కొత్త ఓ ఎల్ టీ లు, మరియు బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్ బ్యాండ్ సేవాలపై పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ డి ఈ లు రాంప్రసాద్, శ్రీహరి, ప్రవీణ్, ఎలెందర్, రామచందర్, నరేష్ లతో పాటు పలు గ్రామాలనుండి విచ్చేసిన సుమారు 100 మంది వినియోగదారులు పాల్గొని తమ అభిప్రాయాలను, సలహాలు, సూచనలను తెలిపారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.శశాంక.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: ప్రజావాణికి (62 ) ఫిర్యాదులు ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కె.శశాంక కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,,ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రజాపాలన నుండి జిల్లాకు వచ్చిన ఫిర్యాదులను కూడా వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల వివరాలను నమోదుకై రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్ లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణికి వచ్చేటప్పుడు ఆయా శాఖల జిల్లా అధికారులు రిజిస్టర్ తీసుకొని, ప్రజావాణి కార్యక్రుమానికి హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు...

### కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన

# నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



అక్షర విజేత నర్సంపేట/ నెక్కొండ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో లో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఎమ్మార్వో రాజ్ కుమార్

ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండేం రామానంద్ నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ఓబీసీ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్ కాంగ్రెస్ కూసుమ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కూసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయి కృష్ణ షేక్ షబ్బీర్ ఎండీ అన్వర్ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భానుప్రకాష్ నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి మండల్ యూత్ నాయకులు బూరుగు నరేష్ చిన్నూరి కార్తీక్ శీను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సీబీఎస్ఇ.కోకో టోర్నమెంట్ ప్రారంభం

**-షాద్ నగర్ పట్టణం నుంచి టోర్నమెంట్ లో పాల్గొంటున్న ఠాగూర్ హైస్కూల్ విద్యార్థులు**

**-హార్యం వ్యక్తం చేస్తున్న కోచేస్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: హైదరాబాద్ బాచుపల్లి లోని విఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి పాఠశాలలో నాలుగు రోజులపాటు జరగనున్న సీబీస్ఈ.క్లస్టర్ 7వ కోకో టోర్నమెంట్ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా తెలంగాణ,ఏపీ రాష్ట్రాలకు చెందిన 200 సీబీఎస్ఈ పాఠశాలలకు చెందిన దాదాపు 5,500 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. అండర్ 14,17,19 బాలబాలికల విభాగాల్లో ఈ నెలలో 25 వరకు పోటీలు జరుగుతాయని బాలానగర్ అదనపు డిసిపి సత్యనారాయణ,ఎసిపి.జి. హనుమంతరావు,ఏషియన్ కోకో విభాగం స్వర్ణ పతాక విజేత ప్రమోద్ టోరట్ ముఖ్య అతిథులుగా విచ్చేసి టోర్నని ప్రారంభించారు. ఇందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం నుండి ఠాగూర్ హై స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారు. ఠాగూర్ హైస్కూల్ నుండి దాదాపు 24 మంది విద్యార్థులు పలు విభాగాలలో తమ ప్రతిభను కనబడుచున్నారు ఈ టోర్నమెంట్ నాలుగు రోజుల పాటు జరగనున్నాయి. నిన్న జరిగిన బాలికల విభాగంలో తమ ప్రత్యర్థి జట్టు పై విజయం సాధించి ముందంజలో ఉన్నారు. అలాగే ఈరోజు జరిగిన బాలుర ఈవెంట్లో తమ ప్రత్యర్థి జట్టు శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ పాఠశాలపై విజయం సాధించి మొదటి విజయాన్ని తమ ఖాతాల్లో వేసుకున్నారు...

# ఈవ్ టీజింగ్ కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు : షి టీమ్ పోలీసులు



అక్షర విజేత/ మరికల్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం రోజు మరికల్ మండలంలోని మణికంఠ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, ప్రతిరోజు గేమ్స్ ఆడాలని, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు గేమ్స్ ఆడాలని ఏదో ఒక గేమ్ పై మక్కువ చూపాలని జేమ్స్ ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, లెక్చరర్స్ ఆంజనేయులు, తక్కి బాబా, అనిత, స్వప్న, ఈదన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలు



**అక్షరవిజేత, తరిగొప్పుల :** తరిగొప్పుల మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల క్రీడాకారుల ఎంపిక సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఒక్కటే విద్యార్థికి పరమావధి కాదని, విద్యతో పాటు శారీరక, మానసిక ధృఢత్వం ఉన్నప్పుడే ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యం సాధించగలరన్నారు. దీని కోసం క్రీడా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలన్నారు. తరిగొప్పుల మండల నోడల్ అధికారి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసం తో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ముఖ్య అతిథులుగా తరిగొప్పుల ఎంపీడీవో ఆలేటి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో రాణించి తరిగొప్పుల మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తరిగొప్పుల గ్రామ పంచాయతీ సెక్రెటరీ బండి భాగ్యలక్ష్మి, మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ పుప్పాల సుమలత,వ్యాయామ ఉపాధ్యాయులు చీటూరు స్వరూప,ప్రజ్ఞాపురం భాస్కర్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాలెపు విజయ,గాదె జోసెఫ్ బేబి, మచ్చ చీరంజీవులు,మహ్మద్ యూసుఫ్ పాషా, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్,గూడ నాగరాణి,తెజావత్ శ్రీనివాస్,నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా,మారోజు కవితశ్రీ, యం రవి, వసంత్ కుమార్, నాగార్జున, యాదగిరి, సారంగపాణి,జూనియర్ అసిస్టెంట్ జంగ బాబు, ఆర్ట్ టీచర్ సురేందర్ గ్రామస్తులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చవద్దు

**అక్షరవిజేత, తరిగొప్పుల :** రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేర్లు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని తరిగొప్పుల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జీడిగం బిక్షపతి డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా సోమవారం తరిగొప్పుల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు భరించలేక తెలుగువారి కోసం ఒక రాష్ట్రం కావాలని ఉద్దేశంతో 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అని స్వాతంత్ర సమరయోధుడు అని ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలు గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు అని నామకరణం చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మార్చడం ఆర్యవైశ్యులను కించపరచడం అవమానించడమే అన్నారు క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకొని యధావిధిగా పేరు ఉంచాలని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బేజుగం లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు మాశెట్టి వేణుగోపాల్ కోశాధికారి జీడిగం సుధాకర్



తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కౌడా మల్లికార్జున్, నాగబండి రామరాజేశం, బబ్బుల సంపత్, శ్రీమన్నారాయణ, గోలి సతీష్,బెజగం సత్తయ్య, రాజు నాగ బండి శివశంకర్,దిడిగం శ్రీనివాస్, మాశెట్టి శ్రీనివాస్,తేరాల నరసింహులు,తేరాల ఉమేష్, తుమల్లపల్లి శివ కుమార్ బెజగం భాస్కర్, రాజు, చంద్రశేఖర్,మా శెట్టి సందీప్, దిడిగం ప్రదీప్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా మిషన్ భగీరథ నీరు అందించాలి

**అక్షర విజేత కొండపాక** గ్రామాల్లో ఇంటింటికి తాగునీటిని అందించే మిషన్ భగీరథ ద్వారా క్రమం తప్పకుండా శుద్ధి నీటిని అందివ్వాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ శ్రీనివాస చారి పేర్కొన్నాడు. మండల కేంద్రమైన కొండపాక లోని ఐఓసీ లో గ్రామ పంచాయతీ మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు ఈ సందర్భంగా సహాయకులకు పలు అంశాలను వివరించారు. అంతరాయం లేకుండా నీటిని అందివ్వాలని ఎక్కడైనా పైపులు లీకేజ్ అవుతే వెంటనే గుర్తించి బాగు చేయాలని తెలిపారు. నాలుగు రోజుల పాటు శిక్షణ శిబిరం జరగనుంది. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భూపతి మాట్లాడారు. గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు



# మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

**-ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**-నియోజకవర్గంలోని పలు మండల సీనియర్ ప్రజా ప్రతినిధులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు**

**అక్షర విజేత, తాండూరు** తాండూరు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి భారీగా తరలి వెళ్లిన సీనియర్, ప్రజాప్రతినిధులు,నేతలు యువ నాయకులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సోమవారం హైదరాబాదులోని మాజీ మంత్రి మహేందర్రెడ్డి నివాసంలో ఘనంగా జన్మదిన వేడుక సంబరాలు జరుపుకున్నారు. మరియు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పార్టీ నాయకులతో కలసి ఉదయం హైదరాబాద్ మాజీ మంత్రి మహేందర్ రెడ్డి నివాసంలో సతీమణి వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ సునితారెడ్డి, కుమారుడు రినీష్ రెడ్డి, కుటుంబ సభ్యుల సమక్షంలో మహేందర్ రెడ్డి, కేక్ కట్ చేశారు.

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శాలువా కప్పి కేక్ తినిపిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాండూరు నియోజకవర్గంకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేందర్ రెడ్డిని సన్మానించి కేక్ తినిపించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కరణం పురుషోత్తంరావు, డీసీసీబీ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ రవిందర్ గౌడ్,



మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వడ్డె శ్రీనివాస్, అబ్దుల్ రావుఫ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్లు పరిమళ రవీందర్, జుబేర్ లాల, నాయకులు గడ్డలి రవీందర్, తాటికొండ పరిమళ్ గుప్త, బంటు మల్లప్ప, మసూద్, సోమనాథ్ గౌడ్, యాలాల మండల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గాజీపూర్ నారాయణ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ సీనీయర్ నాయకులు ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్సీ మహందర్రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల వలయంలో మరికల్ సంత



**అక్షర విజేత/ మరికల్** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే వారాంతపు సంత సమస్యల వలయంలో ఉన్నది. మరికల్ బస్టాండ్ ఎదురుగా సర్వే నెంబర్ 1లో గత కొన్ని సంవత్సరాల కిందట అప్పటి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదగా మరికల్ మార్కెట్ యార్డ్ కోసం ప్రారంభోత్సవం చేశారు. ఇంతవరకు మార్కెట్ యార్డ్ నిర్మించబడలేదు. వానకాలం వస్తే మరికల్ సంత బురదమయంగా, చిత్తడి చిత్తడిగా ఉండడంతో అటు అమ్మకం దారులు, కొనుగోలుదారులు, వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి మరికల్ మార్కెట్ యార్డ్ ను నిర్మించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి : సీఐ జగడం నరేష్



**అక్షర విజేత,జుక్కల్ ప్రతినిధి.** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో సెప్టెంబర్ 28వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని బిచ్కుంద సీఐ జగడం నరేష్, ఎస్సై మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కారణాలతో పరస్పరం కేసులు పెట్టుకున్న వారు సంవత్సర తరబడి కోర్టుల చుట్టు తిరుగుతూ ఇబ్బందులకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరస్పరం అంగీకారం అయి సత్వర పరిష్కారం పొంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని తెలిపారు. ప్రతి ఒక్కరు లోక్ అదాలత్ ను సంప్రదించి తమ కేసులను సత్వర పరిష్కారం చేసుకోవాలన్నారు.

# స్మార్ట్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం...

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్...**





**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నూతన షాపింగ్ మాల్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో స్మార్ట్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం కావడం ఎంతో సంతోషకరంగా ఉందని అంతేకాకుండా వచ్చే పండుగలకు ప్రజలకు అందుబాటులో మరిన్ని ఆధునికమైన వస్త్రాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషిద్, రుస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, గంగాధర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్యవైశ్య సభ్యుల ప్రమాణ స్వీకారం



**అక్షర విజేత పిట్లం** నూతన ఆర్యవైశ్య సంఘ సభ్యులుగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘ యూత్ అధ్యక్షులుగా బొడ్ల రాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మహేష్ గుప్తా తదితర సభ్యులు అందరు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఘనంగా శాల తో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్ పత్రాలు అందజేసిన మిట్టపల్లి ఋషి

**అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి)** కుకునూరు పల్లి కోనాయపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీ లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి (గ్యాస్ సబ్సిడీ)పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, FA రామస్వామి,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నాయిని అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ట రాములు, ముష్ణం విక్రం గౌడ్, ముష్ణం ఉపేందర్ గౌడ్, సిద్దంకి సాయి రెడ్డి, ముచ్చర్ల నరేష్ యాదవ్,



గుర్రాల నర్సింలు, మిట్టపల్లి సత్తయ్య, మరియు కొనాయిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కు శాలువాతో ఘనంగా సన్మానం

**-ఉడుత మహేష్ గుప్తా**



**అక్షర విజేత పిట్లం** నూతన ఆర్యవైశ్య సంఘ సభ్యులుగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. కామారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులు గా ఉడుత మహేష్ గుప్త ఎన్నికయ్యారు. సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కు ఘనంగా శాలువతో సన్మానం చేసి బోకే అందజేశారు. ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-బిసి జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య**



**అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి)**
కుకునూరుపల్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బీసీ జిల్లా అధ్యక్షుడు
కందూరి అయిలయ్య . లకుడారం గ్రామానికి చెందిన అనంతం మల్లేశం అనారోగ్యంతో మృతి చెందాడు .మృతుని ఇద్దరు కూతుర్లు భార్య లలితను పరామర్శించి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపి 4000 ఆర్థిక సాయం అందజేశాడు. ఆయన వెంట దుర్గయ్య. బిక్షపతి. కర్ణాకర్ .కనకరాజు తదితరులు ఉన్నారు

## తక్కువ నీటి తో ఎక్కువ పంటలు పండించాలి




**అక్షర విజేత కొండపాక** తక్కువ నీటి తో ఎక్కువ పంటలు పండించాలి అని జిల్లా వ్యవసాయ అధికారిని రాధిక అన్నారు. నేల ,నీటి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ వాలంతరి వారి ఆధ్వర్యంలో నేషనల్ వాటర్ మిషన్ జలశక్తి మంత్రిత్వ శాఖ సౌజన్యంతో సోమవారం కుకునూర్ పల్లి మండల కేంద్రం లోని రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ నీటి తో ఎక్కువ విస్తీర్ణం లో పంటలు పండించే పద్ధుతలపై రైతులకు శిక్షణ ఇవ్వాలని ఆమె కోరారు.అంతకు ముందు నెట్ ఆఫ్ ఇరిగేషన్ లిమిటెడ్ డీ జి ఎం సుబ్బారావు బిందు , తుంపర సేద్యం పై అవగాహన కల్పించారు.అనంతరం కొండలక్ష్మణ్ హార్టికల్చర్ యునివర్సిటీ అసిస్టెంట్ ప్రోఫెసర్ సిందుజ పూలు , కూరగాయలు సాగు పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వాలంతరి వ్యవసాయ అధికారినిలు కే. సునీత, ఎస్ అన్నపూర్ణ, కుకునూర్ పల్లి మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు , వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరాలు పాల్గొన్నారు

## హస్త గతమైన వేములవాడ పట్టణ మైనార్టీ సంఘం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో సొంత గూటికి**

**- పట్టణ మైనార్టీ సంఘం అధ్యక్షులు మహ్మద్ అక్రమ్**

**-గత ప్రభుత్వంలో అభివృద్ధికి దూరమయ్యాం.. ఇప్పుడు మైనార్టీల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ లోకి చేరాను**



**అక్షర విజేత వేములవాడ** ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు చేరికలతో ఈరోజు పట్టణ మైనార్టీ సంఘం కాంగ్రెస్ పార్టీ హస్త గతమైనట్లయింది. పట్టణ ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మహమ్మద్ అక్రమ్ ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆది శ్రీనివాస్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. దీంతో వేములవాడ మైనార్టీ సంఘం నేతల చేరికలు మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకంగాకానున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

## గ్రంథాలయ గదిని ప్రారంభించిన మండల విద్యాధికారి



**అక్షర విజేత పిట్లం.** పిట్లం మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి దేవిసింగ్ గారు పాఠశాల తెలుగు ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన గ్రంథాలయ గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవి సింగ్ గారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఈ సౌకర్యం కల్పించిన తెలుగు ఉపాధ్యాయులు సత్యనారాయణ మరియు సవంతా బాయి గార్లను అభినందిస్తూ, విద్యార్థులకు తగు సూచనలు చేస్తూ, గ్రంథాలయం అనేది జ్ఞాన భండాగారమని, దానిని పిల్లలు చక్కగా వినియోగించుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అరుణ, గంగా జ్యోతి, వాణి ప్రవీణ, విష్ణు దాస్, బాల్ సింగ్ మరియు సంజీవులు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సు మహిళలు ప్రయాణించే వారికి లక్కీడ్రా తీసిన డిపో మేనేజర్ విట్రా మెట్రాజి రూపేష్ కుమార్

**అక్షర విజేత వేములవాడ** వేములవాడ బస్ స్టేషన్ నందు లక్కీ డ్రా తీయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా లీగల్ మెట్రాలజీ రూపేష్ కుమార్ చే డ్రా తీయడం జరిగింది డిపో మేనేజర్ మాట్లాడుతూ మహిళలు వేములవాడ నుండి సికింద్రాబాద్ వెళ్లేవారు తమ టికెట్పై పేరు సెల్ నెంబర్ రాసి గిఫ్ట్ బాక్స్ లో వేయగలరు 15 రోజులకు ఒకసారి విలువైన బహుమతులు పొందగలరు ఈ నెలలో బహుమతి పొందిన వారు ఈ ఇందిరా సిరిసిల్ల రెండో బహుమతి విజయలక్ష్మి మూడో బహుమతి శ్రీలత వేములవాడ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పిఆర్ఓ శ్రీనివాస్ యాదవ్ బస్ పాస్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం



**అక్షర విజేత గోపాలపురం** మండలం, గోపాలపురం మండల ప్రజల అసలు, ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి మద్దిపాడు వెంకటరాజు తెలిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రాజ్ మాట్లాడుతూ నియోజవర్గానిలో 85 పంచాయతీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అని అన్నారు. గోపాలపురం మండలంలో 14 గ్రామ పంచాయతీలకు 3.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి నాంది పలికినట్లు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం,
కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి 100 రోజుల్లో ఎన్. డి ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేసి, అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో చెరుకుమిల్లి గ్రామం మొదలుకొని వెంకటాయపాలెం, చిట్యాల గోపాలపురం బీమోలు వాదాలగుంట కౌంటకుంట కరిచర్లగూడెం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారనీ ఎమ్మెల్యే వెంకటరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రంగ సత్యనారాయణ, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి కాగులపాటి లలిత, మండలం మహిళా అధ్యక్షురాలు కాకర్ల తులసి, కొర్రపాటి రాము టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# దౌల్తాబాద్ లోటస్ పరిశ్రమ ముందు సిఐటియు నిరసన

**-పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర సిఐటియు మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సోమవారం నాడు దౌల్తాబాద్ లోని లోటస్ పరిశ్రమ ముందు నిరసనలు తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త బ్లాక్ డే లో బాగంగా ఈ కార్యక్రమం జరిగింది. సుగుణ కార్మికులు పరిశ్రమ ముందు ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ ముఖ్య అతిథిగ హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల గురించి కార్మికులు, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టాల గురించి వివరిస్తు కరపత్రం చదివించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పర్మినెంట్, కాంట్రాక్టు యూనియన్ నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు. హత్నూర మండలం సిఐటియు నాయకులు శేఖర్ వీరేశం, బాలరాజు, శ్రీనివాస్, యాదగిరి, నర్సింలు, షబ్బీర్, రాజు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేటలో ప్రాయ శ్చిత్త శాంతి పూజ



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్... కలియుగ వెంకటేశ్వర స్వామి లడ్డు అపవిత్రమైన సందర్భంగా పెద్ద శంకరంపేట లోని మాణిక్ ప్రభు మందిరంలో సోమవారం మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త శాంతి పూజ నిర్వహించారు.. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. తిరుపతి లడ్డు అపవిత్రమైన సంఘటనలో బాధ్యులైన వారిపై చట్ట రిత్య ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ మండల అధ్యక్షుడు రామచంద్ర చారి.. రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్.. మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణ శర్మ.. అనంతరాజు శర్మ.. గిరిధర్ గుడి రామన్న, డాక్టర్ ఫణి కుమార్ ,రాకేష్ శర్మ మహేష్ శర్మ బ్రాహ్మణ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి స్నేహితురాలి భర్త ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆ బాల్య స్నేహితులు చలించిపోయారు. ఎలాగైనా తన స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి, చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.31 వేల రూపాయల నగదును సేకరించి స్నేహితురాలు దీపకు అందజేశారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ లో తోటి విద్యార్థితో కలిసి 2007-2008 లో పదవ తరగతి వరకు చదువుకున్నారు. కాగా ఆ నగదు ఆదివారం స్నేహితులు కలిసి దీపా కు ఆర్థిక సాయం అందజేశారు. మానవత దృక్పథంతో స్నేహితురాలికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్తులు, తన కుటుంబ సభ్యులు అభినందించారు.

# షాపు ల దొంగ దొరికే..!

**-రేకుల పై కప్పు తొలగించి లోనికి ప్రవేశం**

**- కౌంటర్ లో ఉన్న డబ్బులే అతని టార్గెట్**

**- దొంగను అరెస్టు చేసి రిమాండ్ పంపిన కోదాడ పోలీసులు**



**అక్షరవిజేత కోదాడ.** షాపుల తాళాలు వేసి ఉంటే ఏముంది. షాప్ లోపల ఉన్న డబ్బులే అతని టార్గెట్.. షాపులపై రేకుల పై కప్పు తొలగించి దొంగతనానికి పాల్పడుతున్న లావురి సైదాను కోదాడ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని యర్రకాలువ గ్రామానికి చెందిన సైదా తాగడం, తిరగడం,విలాసాలకు, అలవాటు పడి దొంగతనాలు చేయడమే పనిగా పెట్టుకున్నాడు. గతంలో మిర్యాలగూడ పట్టణంలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి. మరల సూర్యాపేట టూ టౌన్ నందు ఒక షాప్, మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక షాపు, కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 షాపుల యొక్క రేకులపై కప్పు తొలగించి లోనికి ప్రవేశించి కౌంటర్ లో ఉన్న డబ్బులను దొంగలించాడు. మరల దొంగతనం చేయుట కొరకు కోదాడ ఖమ్మం క్రాస్ రోడ్ నందు అనుమానాస్పదంగా తిరుగుతుండగా అతనిని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి అన్నారు.

# ప్రజావాణి నిర్వహించిన తహసిల్దార్



**అక్షర విజేత పిట్లం** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో గల తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ ఈరోజు ప్రజావాణికి ఎలాంటి దరఖాస్తులు గాని విన్నపాలు గాని రాలేవని ఒకవేళ వస్తే అన్ని చూసి అన్ని శాఖల అధికారులతో మాట్లాడి వాళ్ళ సమస్యలను పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు మరియు కార్యాలయం సిబ్బంది ఎంపీడీవో కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల పనులను పరిశీలన... కలెక్టర్ రాహుల్ రాజ్...



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా కేంద్రంలో స్థానిక మెదక్ పట్టణం లోని పిల్లి కొటల్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాట్ల పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల సూపరిండెంట్ కు తగు సూచనలు చేస్తూ వైద్య కళాశాల మౌలిక సదుపాయాలను 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక చేసుకోవాలని కళాశాల సంబంధించిన పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా రవీందర్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ఎస్ నాయకుల కార్యకర్తల సమావేశం



**అక్షర విజేత, శేరిలింగంపల్లి (సెప్టెంబర్ 23)**

శేరిలింగంపల్లి ముఖ్య నాయకులకు కార్యకర్తలకు మరియు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు రేపు జరగబోయే. 24- 09-2024 న ఉదయం 10:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో

బి ఆర్ ఎస్ భవన్ లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశం జరపాలని నిర్ణయించుకున్నారు శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో రేపు ఉదయం 10:30 గంటలకు బి ఆర్ ఎస్ భవన్ కు రాగలరని వారు పిలుపునిచ్చారు బి ఆర్ ఎస్ నాయకులు

మిద్దెల మల్లారెడ్డి, నిమ్మల శేఖర్ గౌడ్, జనార్దన్ గౌడ్, రాజు యాదవ్, ఉమేష్, పద్మనాభం, ఈ సమావేశంలో పాల్గొన్నారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com